క్లుప్తంగా

పంచాయతీ సమస్యలకు పరిష్కారం



క్రోసూరు: స్థానిక పంచాయతీ సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానని క్రోసూరు సర్పంచ్ మల్లా చందమామ అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సచివాలయం -1 వద్ద గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు, విద్యుత్ సమస్యలు, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్యలుంటే ప్రజలు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం -2 సెక్రటరీ షేక్ ఖాజావలి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల వేళ గొడవలొద్దు



సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో గొడవలకు పాల్పడితే జీవితాలు బుగ్గిపాలైనట్లేనని సత్తెనపల్లి డీఎస్పీ జి.గురునాథ్‌బాబు హెచ్చరించారు. సత్తెనపల్లి మండలం కట్టమూరు, అబ్బూరు గ్రామాల్లో సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం.రాజేష్ కుమార్ తో కలిసి ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గుర్‌నాథ్‌బాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఏదైనా గొడవలు, ఘర్షణలకు పాల్పడినట్లయితే భవిష్యత్తులో యువతకు ఉద్యోగాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదన్నారు. ముందుగా సత్తెనపల్లి రూరల్ పోలీసులు, సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



సత్తెనపల్లి: అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన ఈదా శ్రీనివాసరెడ్డి (45) అనారోగ్యంతో ఉండడంతో శనివారం రాత్రి సత్తెనపల్లి వచ్చాడు. మద్యం సేవించి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో పడుకున్నాడు. ఆదివారం ఉదయం చూసేసరికి మృతి చెంది ఉన్నాడు. స్థానికంగా ఉన్న ఆటో డ్రైవర్లు గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య అనురాధ, కుమార్తె నందిని ఉన్నారు. భార్య అనురాధ ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ ఎం.సంధ్యారాణి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ముందుకు నడవాలి

సెబ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు



సత్తెనపల్లి: విశ్వ బ్రాహ్మణులు ఐక్యంగా ముందుకు నడవాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సత్తెనపల్లిలోని సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం మహా సభలో అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభకు పట్టణ సంఘం అధ్యక్షుడు కోటగిరి పోతులూరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 3వేల ఓటర్లు కలిగిన విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా, సామాజికంగా ఏదగాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారులుగా కోటగిరి పోతులూరయ్య, వంగిపురపు. సూర్యనారాయణ, దాసు భాస్కరాచారి వ్యవహరించారు. సత్తెనపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా చింతాడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా రంగు నాగ భూషణం, కోశాధికారిగా సిద్దు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రాళ్ళబండి నాగేశ్వరరావు, కోసూరి రాంబాబు, సిద్ది కృష్ణమాచారి, కొమ్మూరి మల్లికార్జునరావు, సహాయ కార్యదర్శులుగా ఏలూరి శివాచారి, మోములూరి సుబ్బాచారి, కన్నెగంటి రామ బ్రహ్మం ఆచారి, అద్దంకి నాగ భూషణం ఆచారి, వాంగిపురపు పరమేశ్వరరావు, ప్రధాన సలహాదారులుగా వాన పాముల రత్నాచారి, కోసూరి అంకయ్య, పోతులూ రయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందుగా శ్రీనివాసులును దుశ్శాలువాలతో సత్కరించారు. నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

ధర్మబద్ధంగా నడుచుకున్నా..

- గత టీడీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఛీదరించుకున్నారు..
- వారిలా చేయకూడదని న్యాయంగా పాలన అందించా
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- ఆర్ఎంపీ, పీఎంపీ, ల్యాబ్ టెక్నీషియన్ల ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: గత టీడీపీ ప్రభుత్వం హయాంలో వారి పరిపాలనను గమనించానని, ప్రజలు వారిని ఛీదరించుకున్నారని అలా చేయకూడదని నిర్ణయించుకొని తన హయాంలో ధర్మబద్ధంగా పరిపాలన చేశానని.. నమ్మితే పది మందికి తెలియజేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆర్ఎంపీ, పీఎంపీ, ల్యాబ్ టెక్నీషియన్ల ఆత్మీయ సమావేశంలో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశానికి పల్నాడు జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీలు కీలకంగా వ్యవహరిస్తారని, పదిమందిని ప్రభావితం చేయగలరన్నారు. ఐదేళ్ల నా పరిపాలన నచ్చితే అంబటి రాంబాబు అన్న మంచివాడు, ఎవరికి అన్యాయం చేయలేదు, అక్రమాలు చేయలేదు.. అని ప్రజలకు తెలియచెప్పాలని ఆయన కోరారు. మొదటినుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి అనుచరుడిగా ఉన్నానని, కష్ట కాలంలో జగనన్న వెంట నడిచానన్నారు. అధికారం కోసం, పదవుల కోసం పార్టీలు మారలేదని విశ్వాసంగా పనిచేస్తున్నానన్నారు. ఇక్కడ తన పైన, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్ మీద పోటీ చేస్తున్న వారు.. అవసరాల కోసం జెండాలు, పార్టీలు మార్చిన విశ్వాస ఘాతకులన్నారు. వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నాయకులు పక్కాల సూరిబాబు, చల్లంచర్ల సాంబశివరావు, అనూష గంగారపు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఓటమి భయంతో సీఎం జగన్‌పై దాడి



నకరికల్లులో చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలను చెప్పులతో కొడుతున్న మహిళలు



అనుపాలెం బస్టాండ్ సెంటర్‌లో ధర్నా

నకరికల్లు: ఓటమి భయంతో టీటీపీ నాయకులు అరాచకానికి పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ నకరికల్లులోని వై జంక్షన్ వద్ద ఆదివారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు చిత్రపటాన్ని మహిళలు చెప్పులతో కొట్టారు. దిష్టి బొమ్మను దహనం చేశారు. మానవహారం ఏర్పాటు చేసి, నిరస తెలిపారు. వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీ బాషా, నాయకులు గుత్తికొండ నన్నేసా, ముప్పాళ్ల మస్తాన్‌వలి, సలీల్, కోటిరెడ్డి, అంజిరెడ్డి, మాభుల్లా, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మద్దం సురేష్, పరసా పెద్దబ్బాయి, షేక్.బాజి, పరసా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట: సీఎం జగన్‌పై దాడికి నిరసనగా ఆదివారం అచ్చంపేటలో వైఎస్సార్ సీపీ శ్రేణులు నల్లబాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే శక్తిలేక టీడీపీ నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారన్నారు. ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సందెపోగు పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెంలో ధర్నా..

రాజుపాలెం: సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ.. మాచర్ల-గుంటూరు రహదారిపై వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మందా రవి నిరసన తెలిపారు. రెడ్డిగూడెంలో సోషల్ మీడియా కన్వీనర్ ఎస్కే జానీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి చంద్రబాబు నాయుడి దిష్టి బొమ్మను దహనం చేశారు. మండల కన్వీనర్ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సునీత శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, పులిబండ్ల అశోక్, నాయకులు బండి కోటినాగిరెడ్డి, ఒట్టే శివారెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం



అమరావతిలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నివాళి



అంబేడ్కర్ విగ్రహానికి ఏపీ చర్మకారుల సంఘం నేతల నివాళి



తాలూకా సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహనికి నివాళి



పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో...



అంబేడ్కర్ విగ్రహానికి శిఖాశ్యాంసన్ నివాళి



అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ రాజేశ్వరి, నాయకుల నివాళి



అంబేడ్కర్ విగ్రహానికి అచ్చంపేట నేతల నివాళి

సత్తెనపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు అన్నారు. రెంటపాళ్ళ గ్రామంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జెర్రిపోతు ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు. బాబురావు మాట్లాడుతూ న్యాయవాదిగా, గొప్ప విజ్ఞానవంతుడిగా, పేదల హక్కుల కోసం పోరాడిన యోధుడు అంబేడ్కర్ అన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళుల ర్పించారు.

కొర్లకుంట నాగమల్లేశ్వరరావు, ఏకుల పెద్ద ముత్తయ్య, పల్లె గాబ్రియేల్, గుడిపూడి చంద్రయ్య, మాగులూరి అనిల్, పల్లె నవీన్, ఏకుల శ్రీకాంత్, నేలపాటి సన్నీ, గొర్రెముచ్చు పందు, బత్తుల ఏసోబు, చల్లా శ్రీనివాసరావు, గుంటి నాగరాజు, ఏకుల నాగేశ్వరరావు, జమ్మలమూడి ఆనంద్, బిల్లా నాని, పల్లె ఏసుదాస్, పల్లం సుబ్బయ్య, ఏకుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

- అంబేడ్కర్ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు దావులూరి కోటేశ్వరరావు ఆదివారం పట్టణంలోని క్రిస్టియన్ పేటలో డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ పాలేటినవీన్ కుమార్, కొరబండి ఆంథోని, జొన్నలగడ్డ విజయ్ కుమార్, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్‌తో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుస్తులు పంపిణీ చేశారు.
- పట్టణంలోని తాలూకా సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి బీసీ సంఘ నాయకులు కంటు వెంకట్రామయ్య, పత్తిపాటి హరే కృష్ణ, కె.దస్తగిరి, గుంటూరు గోవిందు, పిల్లుట్ల ఆంజనేయులు, పిక్కిలి శివ, గొట్టం వెంకటేష్, చావల వెంకటేశ్వర్లు, బడిగంపుల మస్తాన్‌రావు, దుద్దుల జగన్నాథం, సత్తెనపల్లి హరిబాబు, చింతపల్లి లాజర్, షేక్ జీనియస్ టైలర్ తదితరులు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.
- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కంబాల అనిల్ కుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యవర్గ సభ్యులు పాటిబండ్ల రవి, మన్నెం వెంకటేశ్వరరావు, న్యాయవాదులు రాజవరపు నరసింహా రావు,పోతల.రవికుమార్, సయ్యద్.అబ్దుల్‌రహీం, జూపల్లి శేషయ్య, చెవల బాల కోటయ్య, జె.విజయ్ కుమార్, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కొడవటి విజయబాబు, గుమస్తాలు వలేటి రవి, గేరా రమేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి నివాళి

క్రోసూరు : ఏపీ ఉద్యోగుల సంఘం క్రోసూరు యూనిట్ అధ్యక్షుడు శిఖా శాంసన్ క్రోసూరులోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ భారత దేశ ప్రజల ఉమ్మడి ఆస్తి అని, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

సంస్కరణల ఆద్యుడు అంబేడ్కర్

పెదకూరపాడు: దేశ గతిని మార్చేసిన ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కొనియాడారు. అమరావతి, పెదకూరపాడులో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పెదకూరపాడులో కేక్ కట్ చేసి, అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ భారతదేశ దిశ, దశ మార్చిన రాజ్యాంగాన్ని నిర్మించడంలో అంబేడ్కర్ కృషి మరువలేనిదన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు మేలు చేసే పథకాలు తెచ్చారన్నారు. నంబూరు బాబురావు, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నల్లపాటి యోహాన్, పచ్చ ల అనందరావు, మండల పార్టీ కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్, ఎంపీటీసీ గోవిందరావు, సాతులూరి రాజు, పమిడిపల్లి శేషు పాల్గొన్నారు.

అచ్చంపేట: మండల కన్వినర్ చిల్కా చంద్రయ్య అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ భూక్యా కృష్ణానాయక్, అశోక్, సందెపోగు సంసోను, నాయకులు కంబాల వీరబాబు, శిఖా తిమోతి, రంగా, గుడేటి శ్యాంసన్ తదితరులు నివాళులర్పించారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

నకరికల్లు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తుది శ్వాస వరకు పోరాడారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని నకరికల్లులోని వై జంక్షన్‌లో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ చూపిన మార్గంలో బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందన్నారు. వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్ కుమార్‌రెడ్డి, దూదేకుల బాషా, మాభుల్లా, కోనంకి ఆదినారాయణ, గుత్తికొండ నన్నేసా, ముప్పాళ్ల మస్తాన్‌వలి, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రుసుం శ్రీనివాసరావు, మద్దం సురేష్, షేక్.బాజి, సక్రూనాయక్, ఎర్రమాభు, బెల్లంకొండ పుల్లయ్య పాల్గొన్నారు.

ఘన నివాళులు

రాజుపాలెం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బూదాటి సీతారాముల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్ గణపవరం నుంచి రాజుపాలెం వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనుపాలెం బస్టాండ్ సెంటరులోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంచు నందనం, బొలమాల నాగమల్లేశ్వరరావు, పత్తిపాటి దీనమ్మకోటేశ్వరరావు, పాత్తూరి రామకృష్ణ, చెవుల స్వామి, మొర్రిబోయిన వెంకటప్పయ్య, మందా రవి, సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, బండి కోటినాగిరెడ్డి, పులిబండ్ల అశోక్, తోట రఘునాథ్, అంచుల విజయ్‌కృష్ణ, మురికిపూడి మరియమ్మ, ఒట్టే శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు: ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ చిలక భాస్కరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. క్రోసూరులోని అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఏపీ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు పాల్గొన్నారు. చిలకా మనోహర్, ఇనుముక్కల మరియదాసు, చిలకా వసంతరావు, వల్లవరపు రామారావు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ: స్థానిక ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంబాల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు పాటిబండ్ల రవి, న్యాయవాదులు గుజ్జర్లపూడి సురేష్‌బాబు, గద్దల చినకోటయ్య, బంకా కిశోర్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

ముప్పాళ్ళ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం వైఎస్సార్‌సీ పీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దిష్టి బొమ్మను దహనం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎంజేఎం రామలింగారెడ్డి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా సత్తెనపల్లి-నరసరావుపేట ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, హుస్సేన్, ఎస్కే సుబాని, జానీబాష, అజ్గర్‌వలి, బాల్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, కోటి, కనకం, కారుమూరి కృష్ణారెడ్డి, ఎస్.కె.షుకూర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళి



క్రోసూరులో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శంకరరావు నివాళి

క్రోసూరు: రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక అమరావతి బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతం పోరాడిన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని కేక్ కట్ చేశారు.



అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న భవనం రాఘవరెడ్డి, నాయకులు



రెంటపాళ్లలో అంబేడ్కర్ విగ్రహనికి నివాళి..



8వ వార్డులో నూతన వస్త్రాల పంపిణీ



అనుపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ, నాయకుల నివాళి



ముప్పాళ్లలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి

క్రోసూరులో భారీ ర్యాలీ



క్రోసూరులో ఎమ్మెల్యే శంకరరావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

క్రోసూరు: ప్రతిపక్షాలు ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిటికిన వేలి గోరును కూడా తాకలేరని, అయనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక పాల్పడిన దాడిని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలందరూ ఖండించాలని ఎమ్మెల్యే నంబూరుశంకరరావు అన్నారు. సీఎంపై దాడిని ఖండిస్తూ.. శనివారం క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటరులోని దివంగత మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ సెంటర్ నుంచి అమరావతి రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల సెంటర్ వరకు నిరసన ర్యాలీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. డౌన్ డౌన్ చంద్రబాబు, జై జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ హత్యా రాజకీయాలు నశించాలంటూ నినానాదాలు చేశారు. సెల్‌ఫోన్ లైట్ల వెలుగుల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల సెంటర్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్‌పై దాడి పిరికిపంద చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, వైఎస్ ఎంపీపీ విప్పల వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ షేక్ జమీలా, షేక్ గఫూర్, గార్లపాటిదాసు, షేక్ షుకుర్, నారు శ్రీనివాసరెడ్డి, అనుమల కోటిరెడ్డి, ఆవుల అంకిరెడ్డి, చిల్కా ప్రభాకర్, పచ్చల ఆనంద్, దాసయ్య వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన నంబూరు వసంతకుమారి

పెదకూరపాడు: అమరావతి మండలంలో వైఎస్సార్ సీపీ బలం రోజు రోజుకు పెరుగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి వందలాదిగా టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని విడి వైఎస్సార్ సీపీలో చేరారు. అమరావతి మండలం ధరణికోటకు చెందిన టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే శంకరరావు సతీమణి వసంతకుమారి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వసంతకుమారి మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శంకరరావు కృషి చేస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో షేక్ యాసిన్, నజీనా, బరిమ్, రహీం, జమీల, మహ్మద్ ఖాశీం, సయ్యద్ జాన్‌ఫిరా, రెహానా, జానీ బేగం, ఆరిఫ్, షాజది, షాహీదిన్, జాన్‌సైదా, మాబును భాని, రిజ్వానా, మున్ని, షారూఖ్, అబ్దుల్ రఫీ, షాహినా, తస్లీం, సత్యం ఉన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ



అమరవీరులకు నివాళి

సత్తెనపల్లి: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు జాగ్రత్తలతో వాటిని అరికట్టవచ్చని సత్తెనపల్లి అగ్నిమాపక అధికారి ఎంవీ సుబ్బారావు అన్నారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదంలో మృతి చెందిన అమరవీరులకు నివాళులర్పించారు. సుబ్బారావు మాట్లాడుతూ 1944లో బొంబాయిలో షిప్ యార్డ్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారోత్సవాలను ప్రారంభించారు. లీడింగ్ ఫైర్ మెన్‌లు ఆర్ హుస్సేన్, ఎ. శ్రీనివాసరావు, ఫైర్ మాన్‌లు కె.శ్రీనివాస రావు, మోహన్‌బాబు, రమణ నాయక్, షేక్ సుభాని, ఆపరేటర్ పీఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.